

సమస్యల పరిష్కారమే లక్ష్యం

మాట్లాడుతున్న ఎస్పి

ప్రజాశక్తి-నెల్లూరు: పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్పి జి.కృష్ణకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం ఎస్పి కార్యాలయంలో జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం "పోలీస్ వెల్ఫేర్ డే" (గ్రీవెన్స్ డే)ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు ,ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది మొత్తం 19 మంది పోలీసులు వారి సమస్యల గురించి (ట్రాన్స్‌ఫర్) రిక్వెస్టు, మెడికల్ సమస్యలు, డిజర్వ్స్, సస్పెన్షన్ నుండి విధులకు) తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. సిబ్బంది సమస్యలను పరిశీలించి తగిన పరిష్కారం చూపిస్తామని సిబ్బందికి భరోసా కల్పించారు. సిబ్బంది సమస్యలను డిపిఒ విభాగం అధికారులతో చర్చించి వాటిని పరిష్కారం చూపించాలని సూచనలు చేశారు. సిబ్బంది సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి గ్రీవెన్స్ డేను ప్రతి శుక్రవారమూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఇసుక రీచ్‌ల దుమారం..!

- అధికారపార్టీ నేతల బెదిరింపులు
- భయాందోళనలో టెండరు దారులు
- ఇసుక రీచ్ టెండర్లు రద్దు
- రాజధానికి వ్యవహారం

ఉచిత ఇసుక కేవలం ప్రకటనలకే పరిమితమవుతోంది. ఓవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మద్యంషాపులు, ఇసుక జోలికి వెళ్లొద్దని, పార్టీకి చెడ్డపేరు తీసుకు రావద్దని పదేపదే హెచ్చరికలు చేస్తున్నా అధికారపార్టీనేతల్లో మార్పు కనిపించడం లేదు. ఇటీవల డ్రా ద్వారా మద్యం షాపులు దక్కించుకున్న వారికి బెదిరింపులు మరవకముందే ఇప్పుడు మళ్లీ ఇసుక టెండర్లు దక్కించుకున్న వారికి బెదిరిం పులు ఎక్కువైనట్లు తెలిసింది. "డ్రాలో మీకు రావచ్చు. మేం , మా వాళ్లు చేసుకోవాలి. మీరు వెళ్లిపోండి " అంటూ హెచ్చరికలు జారీ చేసినట్లు విశ్వసనీయ సమా చారం. దీంతో కొందరు టెండర్లు వెనక్కి తీసుకున్నట్లు తెలిసింది. గురు వారం జరిగిన ఇసుక టెండర్లు రద్దు చేసినట్లు తెలిసింది. మళ్లీ కొత్తగా టెండర్లు పిలవనున్నారు. విషయం సిఎం కార్యాలయానికి వెళ్లినట్లు తెలిసింది. అధికారపార్టీ నేతల బెదిరింపులు తట్టుకోలేక మైనింగ్ అధికారులు సెలవు పెట్టి వెళ్లారు.

ఇసుకను తరలిస్తున్న దృశ్యం (ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపి ప్రభుత్వం ఆరాచకం చేసింది. తామంతా ప్రజలకు మేలు చేస్తాం, గత ప్రభుత్వంలా కాదు అంటూ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కని పిస్తోంది. వైసిపి నుంచి టిడిపిలోకి వచ్చిన కొందరు నాయ కులు తమ విధానాలు మార్చుకోవడం లేదని టిడిపి నేతలంటున్నారు. ఇటీవల జిల్లాలో 182 మద్యం షాపులకు డ్రా ద్వారా లైసెన్సులు దక్కించుకున్న విషయం తెలిసిందే. ఆనేక చోట్ల షాపులకు తమకు వదిలేయాలని బెదిరింపులు , ఒత్తిడిలు తీసుకొస్తున్నట్లు తీవ్ర విమర్శలున్నాయి. ఈ విషయం సిఎం దృష్టికి వెళ్లింది. ఆయన మాత్రాస్తే సరే లేకుంటే మీరు మీ వ్యాపారాలు చేయలేరంటూ తీవ్రఒత్తిడి తీసుకొచ్చినట్లు సమాచారం. గురువారం జిల్లాలోని నాలుగు రీచ్‌లకు ఇసుక టెండర్లు జరిగాయి. కోవూరు నియోజకవర్గం మినగల్లు, పల్లెపాడు, ఆత్మకూరు నియోజకవర్గం పడమటి కంభం పాడు, సర్వేపల్లి నియోజకవర్గం ఇరువూరు రీచ్‌లకు టెండర్లు పిలిచారు. 21 మంది నుంచి 43 దరఖాస్తులొచ్చాయి. గురువారం కలెక్టర్ సమక్షంలో టెండర్లు ఖరారుచేశారు. ఇందులో పల్లెపాడు రీచ్‌కు గోదావరి కృష్ణ వాటర్, మినగ ల్లు నాగేంద్ర ఇన్‌ఫ్రా, విరువూరు శ్రీలక్ష్మీ కన్‌స్ట్రక్షన్, పడమటి కంభం పాడు రాజ్యలక్ష్మీ శాం డ్ ఇండస్ట్రీ పేరుతో టెండర్లు ఖరా రు చేశారు. నెల్లూరు నగరానికి చెందిన ప్రసాద్‌రెడ్డికి మినగల్లు, పల్లెపాడు రీచ్‌లు దక్కాయి. పడమటి కంభం పాడు మోహన్‌కు, విరువూరు మాజీ ఎంఎల్‌ఎ కొమ్మి లక్ష్మయ్య నాయుడు బంధువుకు టెండర్లు వచ్చాయి. టెండర్లు దక్కించుకున్న వ్యక్తులకు అధికారపార్టీ నేతల నుంచి బెదిరింపులు వచ్చినట్లు తెలిసింది. మీరు వెళ్లిపోవాలని, తామే చేసుకుం టామని హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిసింది. తమకు వచ్చిందని చెప్పినా మమ్మల్ని కాదని నీరు ఎలా రీచ్ నడుపుతావంటూ బరితెగించినట్లు సమాచారం. టిడిపి ముఖ్యనేతల ప్రోత్సాహంతో కింద స్థాయి నేతలు గొడవలు చేసినట్లు తెలిసింది. ఈ విషయాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్ల డానికి టెండర్ దారులు సిద్ధమైనట్లు తెలిసింది. ఇదే సమయంలో మన పార్టీ అధికారంలోవస్తే మన నాయకులకు కాకుండా మరొకరికి ఎలా ఇస్తామంటూ కొందరు నేతలు అధిష్టానం పెద్దల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. వివాదం ముదరడంతో ఒకరిద్దరు తమ టెండర్లు విత్‌డ్రా చేసుకోడానికి ప్రయత్నాలు చేసినట్లు తెలిసింది. టెండర్ల విషయంలో అధి కార పార్టీ నే త లు ం డ డ ం, బెదిరింపులు ఎక్కువ కావడంతో మైనింగ్ అధికారులు సెలవు పెట్టి వెళ్లినట్లు తెలిసింది. టిడిపి నేతలు ఈ వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి నుంచి తమ పార్టీలోకి వచ్చిన కొందరు వ్యక్తుల వల్ల పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని పార్టీ పెద్దలకు చెప్పినట్లు తెలిసింది.

ఇసుక టెండర్లు రద్దు..!

జిల్లాలోని నాలుగు రీచ్‌లకు ఒపెన్ టెండర్ల ద్వార గురువారం కలెక్టర్, మంత్రి పి. నారాయణ సమక్షంలో టెండర్లు ఖరారుచేసిన విషయం తెలిసిందే. మొత్తం 21 మంది 43 దరఖాస్తులు చేశారు. టిడిపి నేతలు ఆశించిన నేతలు టెండర్లు రాలేదు. బయట వ్యక్తులకు రావడంతో దీనిని వివా దం చేశారు. నిన్నటి నుంచి కొందరు అధికారపార్టీనేతలు బెదిరింపులు నేపథ్యంలో టెండర్ దారులు తమ దరఖాస్తులు వెనక్కి తీసుకోడానికి ప్రయత్నాలు చేసినట్లు తెలిసింది. మైనింగ్ అధికారుల ఎవరూ అందుబాటులో రాలేదు. మంత్రులు, అధికారపార్టీనేతల ఒత్తిడి మేరకు ఇసుక టెండర్లు రద్దు చేయాలని కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ఈ మేరకు టెండర్లను రద్దుచేసి, మళ్లీ టెండర్లు పిలవడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అప్పుడు తమకు సంబంధించిన వ్యక్తులనే టెండర్లు దాఖలు చేసేలా అధికారపార్టీనేతలు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. నేతలు చేస్తున్న ఈ వ్యవహారం వల్ల ప్రభుత్వానికి , కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏం జరుగుతుందో చూడాలి.

నేడు శాప్ చైర్మన్ రవికుమార్ పర్యటన

ప్రజాశక్తి-నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ (శాప్) చైర్మన్ ఎ. రవి కుమార్ జిల్లాలో పర్యటించనున్నారు. శనివారం ఉదయం 11 గంటలకు రూరల్ మండలం మొగళ్లపాలెంలోని మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాన్ని ఆయన పరిశీలిస్తారు. అనంతరం నగరంలోని ఏసి సుబ్బారెడ్డి స్టేడియాన్ని సందర్శించి జిల్లా స్పోర్ట్ అథారిటీ కార్యాలయాన్ని పరిశీలించి ఉద్యోగులతో మాట్లాడతారు. అనంతరం తిరుపతి కి పయనం అవుతారు.

మాట్లాడుతున్న కమిషనర్ సూర్యతేజ

నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

నగర పాలక సంస్థ పరిధిలో నూతన భవన నిర్మాణాలకు లైసెన్సుడ్ టెక్నికల్ పర్సన్ (ఎల్.టి.పి) కార్పొరేషన్ భవన అనుమతుల కోసం పొందపర చాల్సిన పత్రాలన్నీ తప్పనిసరిగా సమర్పించి తద్వారా కార్పొరేషన్ వారి అనుమతి పొందిన పిమ్మట భవన నిర్మాణం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని టౌన్‌ప్లానింగ్ ఎల్‌టిపిలను కమిషనర్ సూర్యతేజ ఆదేశించారు. శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో టౌన్ ప్లానింగ్ ఎల్.టి.పి.లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి కమిషనర్ మాట్లాడుతూ ఎల్‌టిపి అనుమతుల తీసుకున్న అనంతరం నిర్మాణాలు జరిగేలా పర్యవేక్షిం చాలని, కార్పొరేషన్ ఉత్తర్వులను ఉల్లంఘించినట్లు గుర్తిస్తే వెంటనే శాఖ పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమ నిర్మాణాలు జరగకుండా, రోడ్లను అక్రమిస్తూ మెట్ల , ర్యాంపులు నిర్మాణం జరగకుండా, వర్షపు నీరు డ్రెయిను కాలువల ద్వారా సాఫీగా ప్రవహించుటకు వీలుగా రూపొందించి, నిర్మాణాలను పరిశీలించాలని సూచించారు. ఆక్రమణలను తొలగించేందుకు టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులకు ఇదివరకే ఆదేశించి యున్నామని స్పష్టం చేశారు. సమావేశంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్లు వేణు, దశయ్య, నుడా పి.ఓ. సుబ్బారావు, నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రూ అప్ ఛార్జీల పేరుతో అదనపు భారాలు

-ఎన్నికల సమయంలో చేసిన హామీలు అమలు చేయాలి
-విద్యుత్ భవన్ ఎదుట సిపిఎం రూరల్ కమిటీ ధర్నా

కార్యాలయం ఎదుట నినాదాలు చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రంలో అధికారంలోని గత ప్రభుత్వం విద్యుత్ ట్రూ అప్ ఛార్జీల పేరుతో అదనంగా నగదు వసూళ్లు చేస్తున్న విధానాన్ని రద్దు చేస్తామంటూ ఎన్నికల సమయంలో టిడిపి ప్రభుత్వం చేసిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నగరంలోని విద్యుత్ భవనం ఎదుట సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. శుక్రవారం నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు ,రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేరుతో రూ.8114 కోట్ల వసూలు చేయాలని నోటిఫికేషను విడుదల చేయడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. గత ఎన్నికల్లో జగన్ ప్రభుత్వం వివిధ రకాల పేర్లతో విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచి ప్రజలపై తీవ్రభారాలు మోపిందన్నారు. అటువంటి భారాలు తమ ప్రభుత్వం మోపనని, టిడిపిని నమ్మి గెలిపించాలని ఆపార్టీ నాయకుడు చంద్రబాబునాయుడు నమ్మబలికారన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన అనంతరం ఎన్నికల సమయంలో ఏర్పాటు చేసిన సభల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి మూడు విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రతిపాదనతో విద్యుత్ నియంత్రణ మండలి నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో ట్రూ అఫ్ ఛార్జీలు 2022-23 సంవత్సరానికి రూ.8114 కోట్లు వసూలు చేయాలని నిర్ణయించడం దారుణమన్నారు. మరోవైపు 2023-24 సంవత్సరానికి సంబంధించి మరో 11 వేలు కోట్లు పైగా విద్యుత్ ట్రూ అప్ ఛార్జీలు భారం మోపాలని రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయటం విచారకరమన్నారు. మొత్తం రూ.20 వేల కోట్లు ట్రూ అఫ్ ఛార్జర్ పేరుతో ప్రజలు దగ్గర్నుంచి వసూలు చేయడం దుర్మార్గమన్నారు. 2వేల సంవత్సరంలో టిడిపి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంపుదల చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకించి బషీరాబాగ్ వద్ద ఆందోళన చేస్తున్న సమయంలో కాల్పులు జరపడం, ఈ ఘటనపై ప్రజలు ఆగ్రహించి ఎన్నికల్లో తమ ఓటుతో గుణపాఠం చెప్పిన సంగతి గుర్తు చేసుకోవాలన్నారు. అటువంటి మరో ఉద్యమం రాష్ట్రంలో రాకముందే విద్యుత్ ట్రూ అఫ్ ఛార్జీలు వసూలు చేసే ఆలోచనను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. అంతే కాకుండా వ్యవసాయ పంప్ సెట్లకు, గృహాలకు స్మార్ట్ మీటర్లు పెట్టే ఆలోచనను వెంటనే మానుకోవాలన్నారు. ప్రభుత్వం ఆదిశగా ఆలోచన చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం జిల్లా విద్యుత్ సూపరిండెంట్ వి.విజయన్‌కు వినతి పత్రం అందజేసి సమస్యను వివరించారు. ప్రజాసమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, రెగ్యులేటర్ అథార్టీ విచారణ సమయంలో సిపిఎం నుంచి హాజరుకావాలని వారు నాయకులను కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం రూరల్ కార్యదర్శివర్గ సభ్యులు ఎండి. అబ్దుల్ అజీజ్, కొండా ప్రసాద్, కిన్నెర కుమార్, పార్టీ రూరల్ కమిటీ సభ్యులు కట్టా సతీష్, డి సంపత్ కుమార్, వీర్ల శ్రీనివాసులు, నందిపాటి మాలకొండయ్య, ఎం సుధాకర్ , ఈఎస్ బాబు, ఎస్కే ఖలీల్, ఎస్కే. షాహినా బేగం,కండే కోటేశ్వరరావు,జమ్ముల తిరుపాల్, ఒంగోలు సుధీర్ ,కరిపం కష్ణమూర్తి ఎస్.కె.నజీర్, తేరే అమ్ములు, జయ ప్రకాష్, ఎండి సర్తాజ్, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐఆర్‌డిఎ స్కానింగ్‌తోనే బిల్లింగ్ చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు: ప్రతి సర్వీసు బిల్లింగ్ ఐఆర్‌డిఎ స్కానింగ్‌తోనే తీసుకోవాలని, విద్యుత్ వినియోగదారులు ప్రతి ఒక్కరూ విద్యుత్ మీటర్‌ను బయట బిగించుకొనే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఎస్ఇ వి.విజయన్ సూచన చేశారు. శుక్రవారం ఆయన జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్, డిప్యూటీ ఇంజినీర్స్ అసిస్టెంట్,అసిస్టెంట్ ఇంజినీర్, అకౌంట్స్ విభాగాలతో టెలికాన్ఫెరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాన్ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తీసుకున్న ముందస్తు చర్యలు బాగున్నాయని దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష్ రావు అభినందనలు తెలియజేశారన్నారు. సమిష్టి కృషి చేసిన డివిజన్ అధికారులకు, సిబ్బందికి,కాంట్రాక్టర్ లకు, సబ్ స్టేషన్ సిబ్బందికి ,పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాలని బాగా పనిచేస్తే వినియోగదారుని దగ్గర మంచి పేరు వస్తుందన్నారు. ఈ టెలికాన్ఫెరెన్స్ లో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయాలి

ప్రజాశక్తి-కందుకూరు: చదవడం, రాయడం లో ఇబ్బంది పడుతూ డిస్లెక్సియా రుగ్మతతో బాధపడుతున్న విద్యార్థులను గుర్తించి వారిలో ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించాలని కందుకూరు బాలుర హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం. నరసింహమూర్తి అన్నారు. శుక్రవారం బాలుర హైస్కూల్, భవిత కేంద్రంలోని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులతో డైస్లెక్సియాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం నరసింహ మూర్తి మాట్లాడుతూ విద్యార్థుల్లో భయాందోళనలను తొలగించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం ఐఈఆర్టీ కూనం ఉదయలక్ష్మి మాట్లాడారు.కార్యక్రమంలో హైస్కూల్ ఉపాధ్యాయులు తలపనేని శ్రీనివాసరావు, ఐఈడిఎస్ఎస్ ఏసుదాసు, రమణయ్య, శ్రీనిధి, పెరుగు ప్రసాద్, సిఆర్‌ఎంటీ ఎం.వి రమణారెడ్డి, కోటకట్టవీది పాఠశాల హెచ్‌ఎం శ్రీదేవి, కల్పన, సిరాజుద్దీన్ తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

ఇంటి,కుళాయి పన్నులు చెల్లించాలి

మాట్లాడుతున్న కమిషనర్ కె అనుష

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు పురపాలక సంఘం పరిధిలోని ప్రతి ఒక్కరూ ఇంటి పన్నులు, కుళా యి పన్నుల బకాయిలను వెంటనే చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ కె అనుష అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో 16 సచివాలయల అడ్మిన్ సెక్రెటరీలతో ఇంటి పన్నులు, నీటి పన్నుల బకాయిలపై సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈసమావేశంలో కమిషనర్ అనూష మాట్లా డుతూ 2024 -2025 సంవత్సరమునకు సంబంధించి ఇంటి పన్నులు, నీటి పన్నులు బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు.కార్యక్రమంలో మున్సిపల్ ఆర్.ఐ రామయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నా

వైభవంగా శ్రీఅంకమ్మ తల్లి అభిషేకం

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు గ్రామ దేవత ఆదిపరాశక్తి శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో ప్రతి శుక్రవారం అమ్మవారికి నిర్వహించే అభిషేకం ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించి అమ్మవారిని కన్నుల పండుగ అలంకరించారు. అమ్మవారికి కుంకుమ పూజ, అష్టోత్తరం నిర్వహించారు. గడిపినేని వెంకట్రావు ధర్మపత్ని శ్రీదేవి ఉభయదాతలుగా కార్యక్రమం నిర్వహించారు.

ప్రమాదాల నివారణపై అవగాహన

మాట్లాడుతున్న ఎస్ఐ సాంబశివయ్య

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వి. సాంబశివయ్య కందుకూరు పట్టణం ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద వాహనదారులతో శుక్రవారం సమా వేశం నిర్వహించారు. ప్రజలకి రోడ్డు ప్రమా దాలు , వాటి నివారణపై అవగా హన కల్పించాడు. రోడ్డు ప్రమాదాలను ముఖ్యంగా యువత రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా మరణించడం , అంగవైకల్యానికి గురికావడం జరుగుతుందని ఈ స్థితికి కారణం అజాగ్రత్త అన్నారు. నిర్లక్ష్యం ధోరణి ముఖ్య కారణమని కావున రోడ్డు ప్రయాణాలు చేసే సందర్భాలలో హెల్మెట్లు ధరించడం, వాహనాల్లో సీటు బెల్టు పెట్టుకోవడం, ఆటోలలో తక్కువ సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకొని ప్రయాణం చేయడం మంచిదన్నారు. అతివేగాన్ని నిరోధించి మిత వేగంతో ప్రయాణించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం. వాహన తోలకదారులందరూ విధిగా డ్రైవింగ్ లైసెన్సులు పొందడం వాహనాలకు సరైనటువంటి ఇన్సూరెన్స్ డాక్యుమెంట్లను కలిగి ఉండడం చేయాలని సూచించారు.. అజాగ్రత్తగా వాహనాలు నడిపితే పోలీసు వ్యవస్థ, న్యాయస్థానాల ద్వారా జరిమానాలకు, జైలు శిక్షకు బాధ్యులు కాగలరని హెచ్చరించారు.

దివీస్ ల్యాబ్‌కు 20 మంది ఎంపిక

విద్యార్థులతో కాలేజి యాజమాన్యం

ప్రజాశక్తి-కందుకూరు: దివిస్ ల్యాబ్ ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో శుక్రవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి ప్రాంగణ ఎంపికలలో 20 మంది విద్యార్థులు ఉద్యోగాలకు అర్హత సాధించినట్లు కరస్పాండెంట్ కంచర్ల రామయ్య, టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కె.విజయ శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల నుంచి ఈ ఎంపికలకు హాజరైనట్లు కంపెనీ ప్రతినిధి హెచ్.ఆర్ రామకృష్ణ వెల్లడించారు. వీరికి వార్షిక వేతనం మూడు లక్షల ఉంటుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని చౌటుప్పల్, విశాఖ,కాకినాడ జిల్లాల్లో దివీస్ శాఖలున్నాయన్నారు. తమ కంపెనీలో ఉద్యోగులకు నెలకు 1200రూపాయలతో భోజనం ఏర్పాటు ఉంటుందన్నారు. ఈ ఎంపికలలో 15 మంది ప్రకాశం మెకానికల్ విద్యార్థులు ఐదుగురు ఇతర కాలేజీలు విద్యార్థులు ఉన్నారని మరో హెచ్.ఆర్ నవీన్ వివరించారు. కార్యక్రమంలో ఆర్ అండ్ డి డీన్ డాక్టర్ ఎం. లక్ష్మణరావు, మెకానికల్ హెచ్.ఓ.డి డాక్టర్ పున్నారావు,కోటయ్యలు పాల్గొన్నారు.

శాశ్వత ప్రాతిపదికన తూములు నిర్మాణం చేపట్టాలి

నినాదాలు చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు: రూరల్ మండలం లోని సౌత్ మోపూరు రామయ్య చెరువు వద్ద గ్రామాలకు పోయే నెల్లూరు తాటిపర్తి రోడ్డు దెబ్బ తినకుండా శాశ్వత ప్రాతిపదికన తూముల నిర్మాణం చేపట్టాలని సిపిఎం రూరల్ మండల కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం సిపిఎం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో 17వ కి.మి తూము వద్ద ధర్నా చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు, మండల కమిటీ సభ్యులు పూడిపర్తి జనార్ధన్ లు మాట్లాడుతూ ప్రస్తుతం తాటిపర్తి రోడ్డు పనులు జరుగుతున్నాయని, రోడ్డు పైన కనుపూరు కాలువ నీళ్లు, రామయ్య చెరువు నీళ్లు, ఎల్లవనీళ్లు రోడ్డుపై పారుతుండడంతో రోడ్డు కు గండ్లు పడిపోయి వాహనాలు వెళ్లేందుకు ప్రయాణికులకు తీవ్రమైన అసౌకర్యం కలుగుతున్నాయన్నారు. ఈ మార్గం ద్వారా రూరల్ మండలంలోని 15 గ్రామ పంచాయతీలు, పొదలకూరు మండలం, సంగం మండలాలకు పోయే వందలాది వాహనాలు, వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.రోడ్డు దెబ్బ తినకుండా ఉంటుందని కాబట్టి వెంటనే ఈ రెండు చోట్ల తూములను వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రూరల్ మండల కమిటీ సభ్యులు జానా లక్ష్మీ ప్రసాద్, శ్రీపతి వెంకయ్య, అట్లా అనిల్, బాలు ఆదిశేషయ్య, అచ్చి అనంతయ్య, పేరిసెట్ల రత్నం, పర్చూరు ప్రభాకర్, మరిమేసి కామాక్షయ్య, పాదర్తి మస్తాన్, బద్దిపూడి వెంకటసుబ్బయ్య, పాదర్తి అంజయ్య, పాదర్తి చిరంజీవి తుళ్లూరు లక్ష్మయ్య, పాదర్తి మస్తానయ్య, పాదర్తి మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు పురపాలక సంఘం కమిషనర్ కె అనూష ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని ఐ ఎస్ రావ్ నగర్, నాంచారమ్మ కాలనీ, వరపర్ల వారి పాలెం, గుర్రం వారి పాలెం మొదలైన ఏరియాల్లోని కాలువల్లో, వర్షపు నీరు నిలిచిన ప్రాంతాలలో యాంటీ లార్వెల్ స్ప్రెయింగ్ చేయడం జరిగింది.పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు.

నేడు పల్లె పండుగ

ప్రజాశక్తి-కందుకూరు: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా కందుకూరు నియోజకవర్గం లింగసముద్రం మండలంలో శనివారం ఉదయం 10:30 కు ముత్యాలపాడు పంచాయతీ, 12.00 గంటలకు చినపవని పంచాయతీలలో అంతర్గత సి.సి రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం జరుగును జరుగుతుందని ఎంఎల్‌ఎ కార్యాలయం తెలిపింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొంటారని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం

ప్రజాశక్తి-కందుకూరు: రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందాడు. ఈసంఘటన మండలంలోని దొండపాడువద్ద శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. పాలూరు నుంచి కందుకూరు వస్తున్న ఆటో అతివేగంతో దొండపాడు వద్ద పడిపోవడంతో మార్తాటి లక్ష్మయ్య (60) దుర్మరణం చెందాడు. మరో ముగ్గరికి గాయాలయ్యాయి. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.మృతిచెందిన లక్ష్మయ్య మృతదేహన్ని శవపరీక్షనిమిత్తం కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మునగాకు ఆరోగ్యానికి మేలు

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు పట్టణం కేసరిగుంట కాలని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం మోరింగా ఫెస్టివల్ ను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యం , పోషకాహారం మునగాకులు విటమిన్లు, ఖనిజాలు, ప్రొటీన్లతో నిండి ఉంటాయని అంగన్‌వాడీ సిడిపిఒ శర్మిష్ట తెలిపారు. . ముఖ్యంగా విటమిన్ ఎ సి, కాల్షియం, ఐరన్ కలిగి ఉంటాయని ఇవి శరీరానికి పోషణ అందిస్తా యన్నారు.ఇమ్యూనిటీ పెంపునకు మునగాకులో ఉండే విటమిన్ ఇతర పోషకాలు శరీర రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తా యన్నారు. మునగాకులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫమేటరీ లక్షణాలు శరీరంలో వాపు, నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయని తెలిపారు. తల్లులకు, గర్భిణులకు తెలియజేశారు.అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో మునగ మొక్కలను నాటారు. కార్యక్ర మంలో హెడ్ మాస్టర్ వేణుగోపాల్ , సూపర్‌వైజర్ లు ప్రభావతి,లక్ష్మి దేవి ,సునీత ,అంగన్‌వాడీ కార్యకర్త సుభాషిణి పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో వ్యర్ధాలు వేస్తే జరిమానా

మాట్లాడుతున్న కమిషనర్ సూర్యతేజ

ప్రజాశక్తి-నెల్లూరు

నగర వ్యాప్తంగా పారిశుధ్య పనులను మరింత మెరుగ్గా నిర్వహించే క్రమంలో బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేసేవారిని గుర్తించి జరిమానాలు విధించాలని నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో పారిశుధ్య విభాగంతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భ ంగా కమిషనర్ మాట్లాడుతూ కమర్షి యల్ ప్రాంతాల్లోని కార్యదర్శులు వ్యర్థాలను రోడ్లపై వేస్తున్న వారిని గుర్తించి ఎక్కువ సంఖ్యలో జరిమానాలు వసూలు చేయాలని ఆదేశించారు. ప్రజల్లో నిర్లక్ష్య ధోరణి వదిలేంత వరకు క్రమం తప్పకుండా జరిమా నాలను విధిస్తూనే ఉండాలని సూచించారు. శానిటేషన్ కార్యదర్శులంతా ప్రతిరోజూ ఫీల్డ్ విజిట్ చేయాలని, పారిశుధ్య సమస్యలను గుర్తించి కమాండ్ కంట్రోల్ కేంద్రానికి తెలియజే యాలన్నారు. పారిశుధ్య కార్మికులకు ప్రతిరోజూ మొబైల్ ఆధారిత హాజరు వేయించాలని, విధి నిర్వహణలో రక్షణా ఉపకరణాలు తప్పనిసరిగా వినియోగించేలా పర్యవేక్షించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత కోసం నగర పాలక సంస్థలో అందుబాటులో ఉన్న అన్ని వాహనాలు, యంత్రాలకు మర మ్మతులు చేసి పూర్తిస్థాయిలో వినియోగించుకుని చక్కటి ప్రణాళికతో పనులను పూర్తి చేయాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణకు డ్రెయిను కాలువల్లో అక్కడక్కడా జల్లెడ ఏర్పాటును చేయాలని, ఏ ప్రాంతాల్లో అలా ంటి ఏర్పాట్లు అవసరమున్నాయో వివరా లను తెలియజేయాలని కోరారు. సమావేశంలో నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, డిఇ సాయిరాం, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్‌ను విధుల్లోకి తీసుకోవాలి

మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలె వెంగయ్య

ప్రజాశక్తి-నెల్లూరు

కలిగిరి మండలం, రావులకొల్లు గ్రామ ఆశా వర్కర్ పందిటి విజయమ్మను అక్రమ తొలగింపునకు నిరసనగా టౌన్ హాల్, రీడింగ్ రూమ్‌లో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించాయి. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సిఐటియు నాయకులు కె. పెంచల నరసయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ప్రజాసంఘాలు, దళిత సంఘాల, మహిళా సంఘం నాయకులు పాల్గొని ఆశా వర్కర్ ని తిరిగి విధుల్లోకి తీసుకునే అంతవరకు పోరాటానికి అండగా నిలుస్తామన్నారు. ఎటువంటి ఆరోపణలు లేకుండా, ముందస్తు నోటీసులు లేకుండా కేవలం రాజకీయ కక్షలతో ఒక దళిత మహిళకు అన్యాయం చేయడం దారుణమన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా అధికారులు రాజకీయ నాయకులు మాటలకు తలొగ్గి ఇటువంటి చర్యలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైన జిల్లా అధికార యంత్రాంగం స్పందించి రాజకీయన నాయకులు చెప్పిందే వినకుండా ఆ దళిత మహిళకు న్యాయం చేసేందుకు సహకరించాలన్నారు. ఆ మహిళను తిరిగి విధుల్లోకి తీసుకునే అంతవరకు ఆమెకు అండగా నిలబడతామన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అజయ్ కుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి. శ్రీరాములు, మూలివెంగయ్య, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, పౌర హక్కుల సంఘం జిల్లా నాయకులు ఎల్లంకి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, బి టి ఏ రాష్ట్ర నాయకులు ఎన్ రమణయ్య, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు రఘురామయ్య, డిటిపి జిల్లా అధ్యక్షులు జి నాగేశ్వరరావు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం వి రమణ, సిఐటియు నాయకులు ఎస్.కె రెహనా బేగం, అల్లాడి గోపాల్, మురళి, కామాక్షమ్మ, సంపూర్ణమ్మ పాల్గొన్నారు.

గ్రంథాలయంలో మొక్కలు పెంపకం

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు శాఖా గ్రంథాలయంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ కె.భారతి, స్కూల్ పిల్లలు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని లైబ్రేరియన్ జె.సురేంద్రరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

మందులు పంపిణీ

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని గొర్రెలు, మేకలు పెంపకం దారులకు పశు సంవర్ధక శాఖ తరపున నేటి నుండి 15రోజుల పాటు నట్టల నివారణ మందులు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జి.గురుజయంతి తెలిపారు. ఈ మందులను పశు వైద్యశాలలు, రైతు సేవా కేంద్రాలలో పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నాయని రైతు సోదరులు సద్వినియోగం చేయనుకోవాలని కోరారు.

'పల్లె పండుగ' ప్రారంభం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : కందుకూరి

నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మండలంలోని అంకభూపాలపురం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సుమారు పది లక్షల వ్యయంతో సిసి రోడ్డు కి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం క్లస్టర్ ఇన్‌ఛార్జ్ పెగడ శ్రీనివాసులు పాల్గొన్నారు. యువ నాయకులు పెగడమోహన్ కుమార్, చెంచు శ్రీనివాసులు, కూడలి భాస్కరరావు, బత్తులమాధవరావు, బక్క మంత్రుల ప్రసాద్, మాల్యాద్రి, బత్తుల సైదులు, పిన్నిక కృష్ణయ్య, సిరిగిరి కొండారెడ్డి, పెగడ బలరామయ్య, రవి, లక్ష్మీ నారాయణ, మంగీ సురేష్, మల్లెల అంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు 'పల్లె పండుగ'

ప్రజాశక్తి-ఉదయగిరి : పల్లె పండుగ కార్యక్రమాన్ని మండల ఎన్‌డిఎ కూటమి నాయకులకు పాల్గొని విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు చింతలబోయిన బయన్న యాదవ్ కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఉదయగిరి మండల పరిధిలోని శనివారం ఉదయం 10 గంటలకు నెలటూరు గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం మొదటగా ప్రారంభం అవుతుందని అనంతరం మండలంలోని, శకునాలపల్లి, జిచెర్లోపల్లి, జిచెరువుపల్లి గ్రామపంచాయతీల్లో సిమెంటు రోడ్డు పనుల శంకుస్థాపన ఎంపిడి కాకర్ల సురేష్ చేస్తారని ముఖ్య అతిథిగా మాజీ జెడ్‌పి చైర్మన్ పి.చెంచలబాబు యాదవ్ పాల్గొంటారని, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

మద్యం షాప్ తొలగించకపోతే ఆందోళన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : నరుకూరు గ్రామంలోని మద్యం షాపును ఊరికి దూరం గా ఏర్పాటు చేసుకోవాలని, లేకపోతే ఆందోళన తప్పదు అని సిపిఎం నాయకులు హెచ్చరించారు. నాలుగో రోజు కూడా సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాదుర్తి శ్రీనివాస రాజా మాట్లాడుతూ ప్రజల ఆందోళన నేపథ్యంలో నరుకూరు గ్రామానికి వచ్చిన మద్యం షాపు తరలిపోయిందని, అయితే కోడూరులోని మద్యం దుకాణాన్ని నరుకూర్లో పెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకొని తీరుతామని స్పష్టం చేశారు.

మంచినీరు లేక అవస్థలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని గుడిపాడు పంచాయతీలోని ఎస్‌సి కాలనీలో మంచినీరు లేక అవస్థలు పడుతున్నామని, మంచినీరు కావాలంటే సుమారు ఒకటిన్నర కిలోమీటర్ దూరం గుడిపాడు మెయిన్ పంచాయతీకి వెళ్లి తెచ్చుకోవాలని, స్కూటర్ తదితర వాహనాలు ఉన్నవారు తెచ్చుకుంటున్నారని, అలాంటివి ఏమీ లేని వారు, వయో వృద్ధ కుటుంబాల పరిస్థితి అయోమయంలో పడిందని, అక్కడి కాలనీవాసులు తెలియజేశారు. కాలనీలో ఏర్పాటు చేసిన సోలార్ సిస్టం, మరమ్మతులకు గురవడంతో, ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని, కావున త్వరితగతిన సోలార్‌ను బాగు చేసి తమకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని స్థానికులు వేడుకుంటున్నారు. సర్పంచ్ కు తెలియజేసినా కాలయాపన చేస్తున్నారని, కావున సంబంధిత అధికారులు త్వరగా బాగు చేయాలని ఆ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై ప్రధానంగా కుదురి చెన్న కిష్టయ్య, కొప్పోలు ఆదయ్య, బంగారుబాటు మస్తానయ్య, పొంతగాని శ్రీనివాసులు, సంకే వెంకట అమ్మ, దివానయ్య రమణయ్య తదితర గ్రామస్తులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

అడ్మిషన్ల గడువు పొడిగించాలి

ప్రజాశక్తి-వెంకటాచలం : మేనేజ్‌మెంట్ అడ్మిషన్ గడువు పొడిగించాలని టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు విశ్వవిద్యాలయం వి.సికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు మాట్లాడుతూ విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం లో స్పాట్ అడ్మిషన్ గడువు ఈ నెల 14 నుంచి 19 వరకు విశ్వ విద్యాలయం యాజమాన్యం ఇచ్చారు. అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు యూనివర్సిటీకి మూడు రోజుల పాటు సెలవులు ప్రకటించిందన్నారు. ఈ కారణంగా విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉంటుందన్నారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు నలబాలపు వెంకటాద్రి, నాయకులు మనోజ్, అశోక్, సురేష్, కార్తీక్, మహేష్ పాల్గొన్నారు.

నేడు 'జెబి'లో ఆటలపోటీలు

ప్రజాశక్తి-కావలి : కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాల మైదానంలో డి.ఆర్. స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో శనివారం ఉదయం విక్రమ సింహపురి అంతర్ కళాశాలల గేమ్స్ టోర్నమెంట్ ప్రారంభమవుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలను కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్ రెడ్డి అధ్యక్షతన, విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ "ఎస్.విజయభాస్కర్ రావు ప్రారంభిస్తారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విఎస్‌యు రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, గౌరవ అతిథిగా విశ్వోదయ రెక్టార్ డి.వినయ్ కుమార్ రెడ్డి పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో జెబి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు, యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ సి.హెచ్. వెంకట్రామయ్య, గేమ్స్ అబ్జర్వర్ ఎం.రవీంద్రబాబు, విమెన్ అబ్జర్వర్ డాక్టర్ సి.విజయలక్ష్మి, వి.ఎస్.యు. ఐ.సి.టి.గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ బి.ప్రసాద్ రెడ్డి పాల్గొంటారు. కనుక ఈ ప్రాంతీయోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

దుప్పట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి : కావలి ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న షేక్.బాబుల్- రమీజ దంపతుల కుమార్తె షేక్.సాదియా పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం సయ్యద్ 'సేవాసంస్థ' ఆధ్వర్యంలో కాలేరుగుంట గిరిజనులకు దుప్పట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సుభాన్ మాట్లాడుతూ సాదియా పుట్టినరోజు సందర్భంగా గిరిజనులకు దుప్పట్లు వితరణ చేసిన చిన్నారి తల్లిదండ్రులు షేక్ బాబుల్ - రమీజా దంపతులకు ధన్యవాదాలు తెలుపుతూ ఉన్నామని తెలిపారు.

గుంతలకు మరమ్మతులు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం : బుచ్చిరెడ్డిపాళెం పట్టణం మలిదేవి కాలువ వంతెన చెన్నూరు ప్రధాన రహదారిపై ఏర్పడిన పెద్దపెద్ద గుంతలను శనివారం మరమ్మతులు చేపట్టారు. ఈ ప్రాంతంలో గుంతలు ఏర్పడడంతో తరచూ వాహనదారులు ప్రమాదాలకు గురై గాయాల పాలవుతున్నారు. ఈ విషయంపై నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి స్పందించారు. కమిషనర్ మున్సిపల్ సిబ్బందితో కలిసి జెసిబి సహాయంతో గుంతలు పడిన చోట రోడ్డుపై మట్టి పోసి గుంతలను పూడ్చారు. రోడ్డుపై గుంతలను పూడ్చేందుకు చొరవ చూపిన కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డిని వాహనదారులు, స్థానికులు అభినందిస్తున్నారు.



భోజన ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : పి.ఎస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ హస్పిటల్‌లో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు హస్పిటల్‌లో గతంలో నర్స్‌గా అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ, డాక్టర్ కుటుంబ సభ్యులతో సఖ్యతగా ఉంటూ, పిల్లలను ప్రేమ పూర్వకంగా చూసుకొంటూ, మంచిపేరు తెచ్చుకొన్న షేక్.కాలీల జ్ఞాపకార్థంగా డాక్టర్ ప్రభాకర్‌నాయుడు కుమారుడు ఎన్.సాయి వర్ధన్, కావలిలోని ఆక్సా మజీద్, జామియామజీద్, మదీనామజీద్ ల వద్ద, యాచకులు, ట్రంక్ రోడ్డులోని నక్కలకాలనీలో 120మందికి చికెన్ బిరియాని ప్యాకెట్ సరఫరా చేశారు. వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు, షేక్.బాషా, మాజీ మునిసిపల్ కౌన్సిలర్, షేక్.మస్తాన్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్.సాయి వర్ధన్, షేక్.మస్తాన్, షేక్.బాషా, మాలకొండారెడ్డి, పి.ఆర్.ఒ. ఆనంద్ పాల్గొన్నారు.



భూసేకరణ పనులు పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

జిల్లాలో చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైను భూసేకరణ పనులను కలెక్టర్ ఒ.ఆనంద్ పరిశీలించారు. చేజర్ల మండలం పెరుమళ్ళపాడు, ఆత్మకూరు మండలంలోని అప్పారావుపాలెం గ్రామాల్లో కలెక్టర్ పర్యటించి రైల్వే లైనుకు సంబంధించి భూయజమానులు, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అంకుపల్లి గ్రామ రైతులు తమ గోడును జిల్లా కలెక్టర్‌కు వివరిస్తూ, భూములను అవార్డు చేసే సమయంలో రెండు పంటలు పండే సారవంతమైన భూములకు అది తక్కువ ధర నిర్ణయించినందున తాము తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. అదేవిధంగా ఎన్నో యేళ్లుగా సాగు చేసుకుంటున్న మామిడి చెట్లకు, నిమ్మ తోటలకు కనీస ధర చెల్లించడం లేదని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. తమ గ్రామానికి ఆనుకొని ఉన్న వామిడపర్తి గ్రామ రైతులకు చెల్లించిన ధరను తమకు కూడా వర్తించే విధంగా చూడాలని కోరారు. చేజర్ల మండలం పెరుమళ్ళపాడు గ్రామ రైతులు మాట్లాడుతూ చిన్న చిన్న కమతాలు ఉన్న రైతులు అనేకమంది ఉన్నామని, వారందరికీ మేలు చేకూర్చే విధంగా నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. ఆత్మకూరు మండలం

రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

అప్పారావుపాలెం గ్రామ రైతులు మాట్లాడుతూ కేవలం ఒక కిలోమీటర్ పరిధిలో పిల్లర్లు వేసి రైల్వే లైను నిర్మిస్తే తమ గ్రామంతో పాటు పరిసర నాలుగు గ్రామాల ప్రజలకు వరదల సమయంలో మునిగి పోకుండా ఉంటాయన్నారు. అదేవిధంగా మాగాణి భూములను మెట్ట భూములుగా రికార్డుల్లో చూపినందున, నష్టపరిహారం అందుకునే సమయంలో తాము తీవ్రంగా నష్టపోతామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైను భూసేకరణలో రైతులకు చెల్లింపులు చేయడానికి గల ఇబ్బందులను నేరుగా వారి నోటి నుండి తెలుసుకునేందుకు వచ్చామన్నారు. వారి అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. అదేవిధంగా భూముల టైటిల్ విషయమై తగాదాలు ఉన్న కేసుల్లో అథారిటీ నిర్ణయించిన మేరకు చెల్లింపులు జరుగుతాయన్నారు. అలాగే రిజిస్ట్రేషన్ సమయంలో భూముల ధరలు తక్కువగా చూపడంతో నష్టపరిహారం కూడా తక్కువగా అందే అవకాశం ఉంటుందన్నారు. రైతులు వెల్లడించిన అన్ని వివరాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి రైతులు నష్ట పోకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో నెల్లూరు, ఆత్మకూరు ఆర్‌డిఒలు అనూష, పావని, తహశీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

'వెలిగొండ' పనులు ప్రారంభించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

ఎన్‌టి రామారావు ముఖ్యమంత్రిగా 1984 సంవత్సరంలో ప్రారంభించిన వెలుగొండ ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తి కాకపోవడం శోచనీయమని పలువురు వక్తలు విమర్శించారు. శుక్రవారం స్థానిక కోట్నీస్ హాస్పిటల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన వెలుగొండ రిజర్వాయర్ సాధన సమితి సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ వెంటనే వెలుగొండ ప్రాజెక్టుకు వచ్చే బడ్జెట్లో నిధులు విడుదల చేసి ప్రాజెక్టు మొత్తం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కేవలం వెయ్యి కోట్లు విడుదల చేస్తే ప్రాజెక్టు పూర్తి దాదాపు 4 లక్షల 50వేల ఎకరాలకు సాగునీరు 15.25 లక్షల ఎకరాలకు లక్షల ప్రజలకు సాగునీరు భూగర్భ జలాల పెంపు వీటి ద్వారా పశువులకు నీరు, మేత కూడా పుష్కలంగా లభిస్తాయన్నారు. అంతేకాకుండా ప్రకృతి ఇచ్చిన వరాలన్నీ మెట్ట ప్రాంతాలైన ఉదయగిరి కనిగిరి మార్కాపురం ఈ ప్రాంతాలన్నీ సస్యశ్యామలం కావాలన్న వెలుగొండ రిజర్వాయర్ నీళ్లు పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్‌కు చేరాల్సిందే అన్నారు. తద్వారా

మాట్లాడుతున్న నాయకులు

గండిపాలెం ప్రాజెక్టుకు వస్తే ఉదయగిరి ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని ఇక్కడే ప్రజలకు పనులు దొరికి వలసలు ఆగుతాయని, ఫ్లోరైడ్ నీరుతాగి కిడ్నీ జబ్బులు రకరకాలైన వ్యాధులతో అల్లాడి ప్రజలకు స్వాంతన చేకూర్చుందని కిడ్నీ జబ్బులను తగ్గుతాయని వెలుగొండ రిజర్వాయర్ సాధన సమితి తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. నీటిపారుదల రంగ నిపుణులు నారాయణ రెడ్డి, వెలుగొండ సాధన సమితి నాయకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్, సిపిఎం నాయకులు కాకు వెంకటయ్య, ఉదయగిరి జిల్లా సాధన కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ వేణుగోపాల్, షేక్ దస్తగిరి అహ్మద్, గాజులపల్లి రామిరెడ్డి పాల్గొన్నారు.

నేడు సమీక్ష సమావేశం

ప్రజాశక్తి-విడవలూరు

మండల కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కోఆప్టర్ మెంబర్, ఇతర ఎంపిటిసిలతో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ నగేష్ కుమారి తెలిపారు. కావున అందరూ హాజరుకావాలన్నారు.

మాట్లాడుతున్న అభివృద్ధి కమిటీ సభ్యులు

బిట్రగుంట - తిరుపతి మెమో రైళ్లను ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

బిట్రగుంట నుండి తిరుపతికి మెమో రైలును ఏర్పాటు చేయాలని బిట్రగుంట అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు షేక్.నూరుద్దీన్ పేర్కొన్నారు. బిట్రగుంటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు షేక్ మాట్లాడుతూ సికింద్రాబాద్ - గూడూరు మధ్య నడిచే సింహపురి ఎక్స్‌ప్రెస్ రైలు వేళలలో మార్పు చేసినందుకు కృషి చేసిన నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి బిట్రగుంట అభివృద్ధి కమిటీ తరఫున ధన్యవాదాలు తెలిపారన్నారు. కరోనా ముందు నడిచే గుంటూరు - తిరుపతి రైలును రైల్వే అధికారులు సంద్రాల మీదుగా నడుపుతున్నందున బిట్రగుంట నుండి తిరుపతికి తాము రైలు ఏర్పాటు చేయాలని అభ్యర్థించామన్నారు. బిట్రగుంట నుండి తిరుపతికి రైలు ఏర్పాటు చేస్తే గూడూరు, వెంకటగిరి, కాళహస్తి, శ్రీకాళహస్తి రైల్వే వెళ్లేందుకు అటు విద్యార్థులకు వ్యాపారస్తులకు ఉద్యోగస్తులకు ఎంతో సౌకర్యం ఉంటుందన్నారు. కాబట్టి బిట్రగుంట - తిరుపతి - బిట్రగుంట ప్యాసింజర్ రైలు ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. అలాగే బిట్రగుంటలో ఇంటర్‌సిటీ, జన శతాబ్ది వంటి ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లకు హాల్టింగ్ కల్పించాలన్నారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ నేతలు దాసరి సునీల్, బత్తుల రవిచంద్ర, ప్రాన్సిస్, ఆరోగ్యదాస్, షేక్ అహ్మద్‌బాషా, చిట్టెటి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-కావలి

కావలి రూరల్ మండలం సర్వాయపాలెం గ్రామ సచివాలయంలో ఎంపిడిఒ సి.హెచ్.శ్రీదేవి శుక్రవారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. తుపాను సందర్భంగా చేపట్టాల్సిన వరద బాధిత చర్యలను గురించి సిబ్బందికి సూచనలు, సలహాలు అందజేశారు.

పేదలకు ప్రభుత్వసాయం అందించాలి

ప్రజాశక్తి-కావలి

తుపాన్ కారణంగా, భారీ వర్షాలు కురిసినందున, పట్టణంలో పేదల కాలనీల్లోకి నీళ్ల వచ్చి ఇబ్బందులు పడుతున్న పేదలకు ప్రభుత్వ సహాయం అందించాలని కోరుతూ శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కావలి ఆర్‌డిఒ సన్ని వంశీ కృష్ణకి వినతిపత్రం అందజేశారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ తుపాన్ కారణంగా వారం రోజులు పట్టణంలో భారీ వర్షాలు కురిసినందున పేదలు నివసించే కాలనీలు, ముసునూరు గిరిజన కాలనీ, కాలేరుగుంట, శివరామసుబ్బయ్య కాలనీ, బుడంగుంట గిరిజన కాలనీలలో రోడ్లు జలమయమై ఇళ్లలోకి నీళ్లు వచ్చినందున ఇంకా మరికొన్ని ప్రాంతాలలో పాత కాలనీలు ఇల్లు ఉరిసినందున ఇళ్లలో ఉన్న బియ్యం, నిత్యావసర సరుకులు, దుస్తులు ఇతర సామాన్లు తడిచి పోయినందున తిండికి కూడా పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా కురిసిన భారీవర్షాలకు పట్టణంలో నిత్యం రకరకాల పనులు

ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

చేసుకొని కుటుంబాలు పోషించుకునే పేదలు పనులు లేక ఉపాధి దెబ్బతిని కుటుంబాల పోషణకు కూడా ఇబ్బందికరంగా ఉందన్నారు. వీరికి వెంటనే ప్రతి ఇంటికి ప్రభుత్వ సహాయం రూ.25వేల నగదు, 50 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులు, దుస్తులు ఇచ్చి ప్రభుత్వం పేదలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణమోహన్, జి.మధుసూదన రావు, నాయకులు పి.తిరుపాలు, బాబురావు, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని శకునాలపల్లి, పుల్లయపల్లి గ్రామ పంచాయతీల్లోని హౌసింగ్ లేఅవుట్‌లో ఆప్షన్ 1, 2 ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు వేగవంతంగా పూర్తి చేసుకోవాలని హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దయాకర్ కోరారు. శుక్రవారం మండల పరిధిలోని శకునాలపల్లి పుల్లాయపల్లి పంచాయతీలోని లేవట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే సంవత్సరం మార్చి 2025లోపు లబ్ధిదారులు వారికి ఇచ్చిన ఇళ్లను పూర్తి చేసుకోవాలని తెలిపారు. అందరూ కూడా ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ త్వరగా సొంతింటి కలలను పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు ఆయన అవగాహన

ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న దృశ్యం

కల్పించారు. అలాగే సిబ్బందికి ఇల్లు నిర్మాణం వేగవంతం చేసేందుకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ రామకృష్ణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ షరీఫ్, డేటాఎంట్రీ ఆపరేటర్ దేవకుమార్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

9, 11 తరగతులకు అడ్మిషన్లు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యాసంవత్సరానికి 9, 11వ తరగతులలో ప్రవేశం కోసం ఎంపిక పరీక్ష కోసం విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎస్.శ్రీనివాస రావు తెలియజేశారు. ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. దరఖాస్తులు పంపడానికి అక్టోబర్ 30చివరి తేదీ. 9వ తరగతి వారు https://cbseitms. nic. in/2024/ nvsix 11వ తరగతి వారు https://cbseitms.nic.in/2024/nvsxi-11/ దరఖాస్తులను వెబ్ లింకులకు పంపాలన్నారు.

'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని జి.మేకపాడు గ్రామంలో మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. వి.రాము మాట్లాడుతూ ఈ సీజన్ లో ఎరువులను సహకార పరపతి సంఘాలు ద్వారా గ్రామంలో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి జి .బ్రహ్మయ్య,గ్రామ వ్యవసాయ సహాయకులు టి.రోశిరెడ్డి, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని రేవూరు మినగల్లు గ్రామంలో శుక్రవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ శివన్నారాయణ పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయంలో పురుగు మందులను విచక్షణా రహితంగా వాడకూడదని అలా చేయడం వల్ల ప్రకృతి సమతుల్యత దెబ్బతిని భవిష్యత్తులో పురుగులు తెగుళ్ల ఉధృతి పెరుగుతుందన్నారు. అనంతరం కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ శివజ్యోతి మాట్లాడుతూ కాంప్లెక్స్ ఎరువులతో పాటుగా వాడరాదని తెలిపారు. ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు దేవసేనమ్మ మాట్లాడుతూ ప్రతి రెండు సీజన్లకు ఒకసారి 20 కిలోల జింకు దుక్కిలోనే వాడాలని తెలిపారు. కార్యక్రమంలో పాణెం శ్రీనివాసులు, ఎంపిటిసి, రేవూరు, సన్నపురెడ్డి పెంచల్‌రెడ్డి టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

పారిశ్రామిక అభివృద్ధికి సహకరించండి

ప్రజాశక్తి-కావలి

నెల్లూరు - ప్రకాశం జిల్లాల సరి హద్దులో రామాయపట్నం ఓడరేవు నిర్మాణం జరుగు తున్న దృష్ట్యా కావలి ప్రాంతం లో పరిశ్రమల ఏర్పా టు ప్రోత్సాహానికి సహకరిం చాలంటూ జనసేన నియోజకవర్గ బాధ్యుడు అలహరి సుధాకర్ కోరారు. శుక్రవారం ఆయన రాష్ట్ర ఎంఎస్‌ఎంఇ సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తమ్మిరెడ్డి శివశంకర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయనను ప్రత్యేకంగా సత్కరించి కావలి కోరికలను వివరించారు. నియోజకవర్గం ఉన్నతికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-కావలి

జిల్లా ఎస్‌పి కృష్ణకాంత్ ఆదేశాల మేరకు డిఎస్‌పి పి.శ్రీధర్ సూచనల మేరకు శుక్రవారం 16వ నెంబర్ కావలి జాతీయ రహదారి పై(బ్లాక్ స్పాట్స్) ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించి, కావలి రూరల్ సిఐ రాజేశ్వరరావు సిబ్బందితో వెళ్లి, డ్రమ్ములు, టైర్‌లతో (వంపులు) కర్వ్‌ను ఏర్పాటు చేశారు. జాతీయ రహదారిపై ప్రమాదపు స్థలాలను గుర్తించి వాహనదారులకు ప్రాణ హాని జరగకుండా ఉండాలని ముందస్తు జాగ్రత్తల కోసం వేగ నియంత్రణ అదుపు చేయాలని రహదారిపై సిఐ ఆధ్వర్యంలో సిబ్బందితో వెళ్లి డ్రమ్ములు టైర్లు ఉపయోగించి కర్వ్ ఏర్పాటు చేశారు. ప్రాణం చాలా విలువైందని వాహనదారులు డ్రైవింగ్

ప్రమాదాల నివారణకు పోలీసులు చేసిన ఏర్పాట్లు

చేసేటప్పుడు ప్రమాదపు స్థలాల దగ్గర వేగ నియంత్రణ పాటిస్తూ ప్రాణాలను కాపాడుకోవాలని సిఐ రాజేశ్వరరావు వాహన దారులకు సూచించారు. కార్యక్రమంలో సిఐతో పాటు ఎస్ఐలు సిహెచ్ తిరుమల్ రెడ్డి, ఎం.బాజీబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు అండగా ఎంఎల్ఎ

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని విడవలూరు 15 పంచాయతీల్లో పంట కాలువలు గుర్రపు డెక్క చెట్లు చదవడంతో నిండి పోయి ఉండడంతో ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తన సొంత నిధులతో జెసిబి ఏర్పాటు చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా పంట కాలువలను శుభ్రపరిచారు. ఎటువంటి విపత్తు సంబంధించిన కానీ ఇబ్బందులు లేకుండా ఉండే విధంగా రైతులకు మేలు చేసిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

హెల్మెట్ వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-కావలి

కావలి రూరల్ పోలీస్ స్టేషన్ సి.ఐ. జి.రాజేశ్వర రావు శుక్రవారం ఉదయం 11 గంటలకు జిల్లా ఎస్.పి. ఉత్తర్వులు మేరకు కావలి మండలం రుద్రకోటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్

మాట్లాడుతున్న సిఐ రాజేశ్వరరావు

కాలేజీలో విద్యార్థులకు డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ వినియోగం గురించి వాటి ఆవశ్యకత గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ సుశీలకుమార్ ప్రియా, సిబ్బంది పాల్గొన్నారు.

సామర్థ్యం పెంపుపై శిక్షణ

ప్రజాశక్తి-ఉదయగిరి

సబ్ డివిజన్ పరిధిలోని రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులకు ఒకరోజు సామర్థ్య పెంపుపై శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక స్త్రీ శక్తి భవనంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ లక్ష్మీమాధవి ముఖ్య అతిథులుగా పాల్గొని వేరుశనగ, మినుము, వరి, జొన్న పంటలలో మేలైన రకాలు వాటి పంటకాలం, దిగుబడులను ఎరువుల యాజమాన్యను గురించి వివరించారు. అలాగే జిల్లా శాస్త్రవేత్త కృషి విజ్ఞాన కేంద్రం విజయకుమార్ నాయక్ శనగ, మినుము,

మాట్లాడుతున్న ఎడిఎ లక్ష్మీమాధవి

వరి పంటలలో వచ్చు పురుగులు, తెగుళ్ళు నివారణ, విత్తనశుద్ధి గురించి వివరించి పలు సూచనలు చేశారు. ఎడిఎ చెన్నారెడ్డి, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి చక్రవర్తి, ఐదు మండలాల వ్యవసాయాధికారులు, ఎఇఒలు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న ఫుడ్‌సేఫ్టీ అధికారిణి నీరజ

లైసెన్సులు లేకపోతే చర్యలు

ప్రజాశక్తి-వరికుంటపాడు : గ్రామాలలో లైసెన్సుల్లో లేకుండా దుకాణాలు నిర్వహిస్తే ఆ యజమానిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారిణి నీరజ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన వరికుంటపాడులో నాలుగు షాపులను పరిశీంచగా రెండు షాపులకు లైసెన్సులు లేకపోవడంతో నోటీసులు అందజేసినట్లు ఆమె తెలిపారు. ఒక షాపులో శాంపిల్స్ సేకరించామన్నారు. మరొక షాపులో గడువు అయిపోయిన వాటిని సూచి వీటిని వినియోగిస్తే తీసుకున్న వారు అనారోగ్య పాలవుతారని కాబట్టి వాటిని పడాలని సూచించారు. ఎటువంటి తప్పిదాలు జరిగిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు దాడులు నిర్వహిస్తున్నారని సమాచారంతో కొంతమంది దుకాణదారులు ముందుగానే మూత వేశారు. కార్యక్రమంలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ డేవిడ్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులకు సాయమందిస్తున్న ఎంఎల్‌సి చంద్రశేఖర్‌రెడ్డి

బాధితులకు ఎంఎల్‌సి పరామర్శ

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు 42వ డివిజన్ కోటమిట్టలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగిన కారణంగా నష్టపోయిన నివాసాన్ని ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పరిశీలించారు. బాదితుడు ఫయాజ్‌కు వైసిపి నుంచి కొంత సహాయం అందించారు. ఎలాంటి కష్టం వచ్చినా పేదలకు పార్టీ అండగా ఉంటుందని పర్వతరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వైసిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజా హుస్సేని, వైసిపి నాయకులు జాహిద్, సీనియర్ నాయకులు అబ్దుల్ మస్తాన్, అత్తహర్, షకీల్, పార్టీ సీనియర్ నాయకులు కోటీశ్వర్ రెడ్డి, శేషు, తౌఫిక్ కార్యకర్తలు పాల్గొన్నారు.

జస్టిస్ లక్ష్మణరావు నివాళులర్పిస్తున్న దృశ్యం

జస్టిస్ లక్ష్మణరావుకు నివాళులు

ప్రజాశక్తి-కావలి

రెడ్‌క్రాస్ ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేసిన జస్టిస్ అంబటి లక్ష్మణరావుకు శుక్రవారం కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్ మాట్లాడుతూ అంబటి లక్ష్మణరావు అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసి, పదవీ విరమణ అనంతరం రెడ్‌క్రాస్ ఉమ్మడి రాష్ట్ర చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి, పలు నూతన సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ప్రత్యేకంగా కావలి రెడ్‌క్రాస్‌కు సహకారం అందించారని తెలిపారు. ఎన్నికల నిఘా వేదిక స్థాపించి, పారదర్శక ఎన్నికల నిర్వహణకు కషి చేసారని, జాతీయ రహదారుల పక్కన మద్యం అమ్మకాల నిషేధం కోసం పోరాడారని వివరించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ బాధ్యులు హరినారప రెడ్డి, బి.ఎస్.ప్రసాదం, రక్తకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

In the Court of the III Addl. District Judge : Nellore

O.S.No. 73 / 2023

Tallapaneni Srinivasulu - Plaintiff

Vs

1. Tallapaneni China Venkateswarlu
and 3 others - Defendants

Notice

To,
D2. Jampala Supraja,
W/o **Jampala Kiran Kumar Naidu,**
D/o **T.C.Venkateswarlu,**
3-5-54, Lakshmipuram, Saibaba Temple,
Lakshmipuram, Nellore City.
D3. Tallapaneni Jyothi,
D/o **T.C.Venkateswarlu,** D.No.26/2/1608,
Venkatareddy Nagar, Vedayapalem,
Nellore City.

పై నెంబరున వాది దావా షెడ్యూలు ఆస్తిని భాగపంపకములు జరిపించమని కోరుతూ పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే22-10-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

పి.వెంకటప్పయ్య, బి.ఎస్‌సి., బి.ఎల్.,
పి.బాలసుబ్రమణ్యం, బి.కాం., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్స్, నెల్లూరు.